# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 14.12.2024 | 24 క్యారెట్లు 76,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:52

www.vishalabharati.com


# అదరగొట్టిన ప్రియాంక గాంధీ

- తొలిసారి లోక్‌సభలో ప్రసంగం
- రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదు
- మోడీ సర్కార్‌వి విభజన రాజకీయాలు
- ఎన్‌డీఏ సర్కారుపై సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో వయనాడ్ ఎంపీగా గెలిచి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాకం గాంధీ శుక్రవారం నాడు తన తొలి ప్రసంగంతో అదరగొట్టారు. ఎన్‌డీఏ సర్కారును ఏకిపడేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్లమెంటులో

..మిగతా 2 లో

# ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా..?

- స్టార్‌ల కోసం ప్రత్యేకంగా ఏముండదు
- చట్టం ముందు అందరూ సమానమే
- ఓ మహిళ చనిపోయింది..
- ఆమె కొడుకు ప్రాణాలతో పోరాడుతున్నాడు
- సినిమా చూసి వెళ్లిపోయుంటే సమస్య ఉండేది కాదు
- కానీ జనాల్లోకి వచ్చి చేతులు ఊపి హడావుడి చేశారు
- సినిమా వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసిందేమీ లేదు
- హీరోది వ్యాపారం.. లాభం చూసుకుని వెళ్లిపోయాడు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హీరో అల్లు అరెస్ట్ వ్యవహారం సంచలనంగా మారింది. అరెస్ట్ ను పలువురు సీనీ, రాజకీయ ప్రముఖులు ఖండిస్తున్నారు. అయితే ఈ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఢిల్లీలో ఆజ్ తక్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంది.. దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందని చెప్పారు. "అల్లు అర్జున్ అరెస్టు చేసామంటున్నారు. అక్కడ మహిళ

..మిగతా 2 లో

# జైలులోనే అల్లు అర్జున్..

## రాత్రంతా మంజీర బ్యారక్‌లో



- సంధ్య థియేటర్ కేసులో అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ
- 4 వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు
- రాత్రి వరకూ జైలు అధికారులకు అందని ఉత్తర్వులు
- నేడు ఉదయం విడుదలయ్యే చాన్స్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సాగిన ఎపిసోడ్ ఆద్యంతం ఉత్కంఠ రేపింది. ఉదయం ఆయనను పోలీసులు అరెస్టు చేసి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఆ తర్వాత గాంధీ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి నాంపల్లి కోర్టు ఎదుట హాజరుపరిచారు. కోర్టు బన్నీకి 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం అల్లు అర్జున్ ను చంచల్‌గూడ జైలుకు తరలిచండం.. ఆ వెంటనే హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై విచారణ జరగడం.. రూ.50వేల పూచీకత్తుతో హైకోర్టు మధ్యంతర బెయిల్

..మిగతా 2 లో



# ఎర్రకోటను ఇచ్చేయండి..

- కేంద్ర ప్రభుత్వానికి మొఘల్ వారసుల విజ్ఞప్తి
- ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు
- విచారణ జరిపి కొట్టివేసిన న్యాయస్థానం

..మిగతా 4 లో

# సీఎం రేవంత్ పిరికోడు

- కాంగ్రెసోళ్లు తెలంగాణ ద్రోహులు
- తెలంగాణ తల్లి రూపం మార్పు దారుణం
- ఊరూరా విగ్రహాలు ప్రతిష్టిస్తాం..
- ఎన్నికల సమయంలోనే పండుగలు గుర్తొస్తాయా..?
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
- కాంగ్రెస్ నేతలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలంగాణ వాదం తెలవదని.. వారెప్పుడూ కాంగ్రెస్ వాదులేనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణవాదం తెలియని కాంగ్రెస్ నాయకులు బతుకమ్మపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం.. తెలంగాణ తల్లి రూపం మార్చడం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహంపై గెజిట్ ఇవ్వడం దారుణంగా పేర్కొన్నారు. ఆయనో పిరికి ముఖ్యమంత్రి అంటూ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ తెలంగాణ సంస్కృతిని కాపాడేందుకు పోరాడుతామని.. ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలు ప్రతిష్టిస్తామని.. ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. శుక్రవారం తన నివాసంలో కవిత విలేకరుల

..మిగతా 2 లో

## 2030 నాటికి 20 గిగావాట్ల

# గ్రీన్ పవర్ ఉత్పత్తి

- దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం
- ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది
- నేటి నుంచి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యమని, గ్రీన్ పవర్ ఉత్పత్తికి ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాంమన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2030 నాటికి 20 గిగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. పునరుత్పత్తి (గ్రీన్ పవర్) విద్యుత్

..మిగతా 2 లో



# రూ.408 కోట్లు ఇప్పించండి

- ఏపీ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులివ్వాలి
- వెనుకబడిన జిల్లాలకు రూ.1800 కోట్ల గ్రాంట్ ఇవ్వండి
- కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

..మిగతా 3లో



# ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- వారంలో ఇది రెండోసారి
- పోలీసుల హై అలెర్ట్.. ముమ్మర తనిఖీలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీలో పాఠశాలలకు మరోసారి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఢిల్లీ పబ్లిక్

..మిగతా 2లో



# బాలికపై వృద్ధుడి అత్యాచారం

- కొట్టి చంపిన గ్రామస్తులు
- నిజామాబాద్ జిల్లాలో దారుణం
- గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చూడ్డానికి తాత వయసుంటాడు. మనవరాలి వయసున్న బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న కారణంతో గ్రామస్థులంతా ఒక్కటై ఆ వృద్ధుడిని తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ దెబ్బలు తట్టుకోలేక అతడు మరణించాడు. ప్రస్తుతం ఈ రచ్చ ఆ గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదంతా నిజామాబాద్ జిల్లాలో జరిగింది. జిల్లాలోని రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామంలో దారుణం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఓ బాలిక సరుకులు కొనేందుకు కిరాణా షాపుకి వెళ్లింది. అక్కడ షాప్ నిర్వాహకుడు

..మిగతా 2లో



# అజ్ఞాతంలోకి మోహన్ బాబు..

- జర్నలిస్టుపై దాడి ఘటనలో కీలక పరిణామం
- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేయనున్న పోలీసులు

..మిగతా 3లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
14.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా..?

మొదటిపేజీ తరువాయి

చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు. సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ వంటి హీరోలు ఎందుకు అరెస్ట్ అయ్యారు..? సంధ్య థియేటర్ ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయింది. పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా..?" అని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేశారు. దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు. కంట్రోల్ కాలేదు. అందుకే అల్లు అర్జున్ ను ఈ కేసులో A11గా పోలీసులు పెట్టారు. అక్కడ మహిళ ప్రాణం పోయింది ఎవరు బాధ్యులు..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "నాకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసు, అతనికి నేను తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత. అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత .. నాకు బంధువు. అల్లు అర్జున్ భార్య మాకు బంధువు. హోం శాఖ నా వద్ద ఉంది. ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ నాకు తెలుసు. చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలో ఉన్నాడు" అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

సినిమాలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డిజజ సినిమా కోసం పైసలు పెడుతారు.. పైసలు సంపాదిస్తారని అని అన్నారు. వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదన్నారు. "నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు. ఇప్పుడు నేనే స్టార్‌ను. నాకూ ఫాన్స్ ఉంటారు" అంటూ కామెంట్స్ చేశారు.

# సీఎం రేవంత్‌పిరికోడు

మొదటిపేజీ తరువాయి



సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమైన బతుకమ్మను కించపరుచుతూ మాట్లాడిన రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులకు ఏం శిక్ష వేస్తారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని కవిత ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమైక్యాంధ్రను కోరుకున్న కాంగ్రెస్ నేతల వాదనలను ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కొనసాగిస్తున్నారని కవిత విమర్శించారు. 'వాళ్లు ఎప్పటికీ కాంగ్రెస్ వాదులే కానీ, తెలంగాణవాదులు కాదు. వాళ్లకు కేవలం కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు కాని' కవిత స్పష్టం చేశారు.

**ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..**

ఇందిరా గాంధీ, సోనియా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని శుభాకాంక్షలు చెప్పారు. 1978లో ఇందిరా గాంధీ వరంగల్ మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఒక మధుర స్మృతి అని ప్రియాంకా గాంధీ ట్వీట్ చేశారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ ... రేవంత్ రెడ్డితో పాటు ఇతర నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రం కాంగ్రెస్ నాయకులకు బతుకమ్మ గుర్తుకొస్తుంది. అంటే ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు ఎన్ని ఆటలైనా ఆడుతారు. ఎన్నికల తరువాత బతుకమ్మ ఎవరిదని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకు ఉండాలని కాంగ్రెస్ నేతలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని' కవిత సూచించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు. అయితే రాష్ట్ర పండుగను అవమానించేలా మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రుల, కాంగ్రెస్ నేతలపై ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో, ఏం శిక్ష వేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రులను, కాంగ్రెస్ నాయకులను ఆంబోతులను వదిలిట్లు తెలంగాణ ఆడబిడ్డలపై మాట్లాడడానికి వదిలిపెట్టారా అన్నది రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. బతుకమ్మను తాము విశ్వవ్యాప్తం చేయడానికి చూస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం ఏంటి? తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. దేశంలో భరత మాత, మహాత్మా గాంధీ, అంబేడ్కర్, సుభాష్ చంద్రబోస్, పూలే, శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. వాటిని పెట్టాలని ఎవరో జీవో ఇచ్చారని కాదు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా పెట్టిన భరతమాత విగ్రహాలకు కేంద్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందా? కానీ తెలంగాణలో మాత్రం ఎవరైనా ఇదే విగ్రహం పెట్టాలి, లేకపోతే పెడితే కేసులు పెడుతామని ప్రభుత్వం గెజిట్ చేసింది. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం గెజిట్ ఇవ్వడం చాలా దారుణం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకుంటాం అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి చార్మినార్ ను, కాకతీయ కళాతోరణాన్ని తొలగించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేశారు. కానీ ఎవరు బుద్ధి చెప్పడంతో ఆ ఆలోచనను విరమించుకున్నట్లు కనిపిస్తున్నారు. అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్ రెడ్డి గోబెల్స్ ను మించిపోయారు. ఏపీకి అక్రమంగా నీళ్లు మళ్లించడానికి జీవోలు జారీ చేసిన ఆదిత్యానాథ్ దాస్ ను తెలంగాణ సాగునీటిపారుదల శాఖ నియమించడం ఏంటని ప్రశ్నించారు.

# 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి

రంగం దిశగా రాష్ట్రం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిసెంబర్ 14 నుండి 20, 2024 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పొదుపు వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన 2025 సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్‌ను శుక్రవారం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2030 నాటికి 20GW పునరుత్పత్తి విద్యుత్, 2035 నాటికి 40గిగావాట్ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తుందని వెల్లడించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధన కు అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. గత ఏడాదికాలంగా TGREDCO చేపట్టిన కార్యక్రమాలను వి.సి.ఎం.డి. వావిల్ల అనిల డిప్యూటీ సీఎంకు వివరించారు. TGREDCO, విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థతకు, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీతో కలిసి వివిధ కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని! తెలిపారు.

# అదరగొట్టిన ప్రియాంక గాంధీ

మొదటిపేజీ తరువాయి

వాడీవేడీ చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తరపున లోక్‌సభలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం చర్చను ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని వ్యాఖ్యానించారు. విపక్షాల తరపున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను మొదలు పెట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేదని ప్రియాంక గాంధీ ఆరోపించారు. రాజ్యాంగం న్యాయం, ఐక్యత, భావ ప్రకటనా స్వేచ్ఛకు రక్షణ కవచమని అన్నారు. కానీ గత 10 ఏళ్లుగా ప్రభుత్వం రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేసిందని విమర్శించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి..

- నాయకులంతా క్షేత్ర స్థాయిలో పనిచేయాలి
- స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జ్ ఝూన్సీరాజేందర్ రెడ్డి
- పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం







**విశాలభారతి, పాలకుర్తి:**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝూన్సీ రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులందరూ క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. శుక్రవారం నాడు పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కొడకండ్ల, దేవరుప్పుల మండలాల సమీక్షా సమావేశంలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, వెంగళ్ రావు, యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జైలులోనే అల్లు అర్జున్..



మొదటిపేజీ తరువాయి

మంజూరు చేయడం.. అత్యంత ఆసక్తికరంగా కొనసాగాయి. అయితే జైలు అధికారులకు రాత్రి వరకూ హైకోర్టు ఉత్తర్వులు అందకపోవడంతో రాత్రంతా మంజీరా బ్యారక్‌లోనే అల్లు అర్జున్‌ను ఉంచారు. ఇవాళ ఉదయం ఆయనను విడుదల చేసే అవకాశముంది.

**అసలేం జరిగిందంటే..**

ఈ నెల 4న పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌తో పాటు థియేటర్ యాజమాన్యం సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్‌చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

**రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు**

స్టేషన్‌లో బన్నీ స్టేట్‌మెంట్‌రికార్డు చేసిన పోలీసులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించారు. క్కడ బన్నీకి బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్ 19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ నెల 27 వరకు రిమాండ్ విధిస్తున్నట్లు నాంపల్లి 9వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసులు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. జైలు వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. జైలు వద్దకు అల్లు అర్జున్ అభిమానులు భారీగా తరలి రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

**మధ్యంతర బెయిల్ ఇచ్చిన హైకోర్టు**

పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన కాసేపటికే ఆయన తరపు లాయర్లు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే చెప్పాలి అని కోర్టు అల్లు అర్జున్ న్యాయవాది నిరంజన్ రెడ్డిని ప్రశ్నించింది. అనంతరం సాయంత్రం 4 గంటలకు విచారణ చేపట్టింది. అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ను ఏ11గా పేర్కొన్న పోలీసులు మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టులో వాదించారు. ఇప్పటికే అరెస్టయినందున బెయిల్ కోసం మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. అయితే క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం రూ.50వేల పూచీకత్తుతో 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. అయితే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినప్పటికీ దానికి సంబంధించి ఆర్డర్ కాపీలు శుక్రవారం రాత్రి వరకూ జైలు అధికారులకు అందలేదు. దీంతో రాత్రి మొత్తం బన్నీని చంచల్‌గూడ జైలులోని మంజీర బ్యారక్‌లో ఉంచారు. ఇవాళ ఉదయం ఆయన విడుదలయ్యే అవకాశముంది.

# ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి

స్కూల్, కేంబ్రిడ్జ్ స్కూల్ సహా ఆరు పాఠశాలకు శుక్రవారం తెల్లవారుజామున బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళాలతో పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడం వల్ల అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆయా పాఠశాలలు ఈరోజు సెలవు ప్రకటించాయి. అయితే బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయమై పోలీసులు దృష్టి సారించారు.

**బెదిరింపులు వచ్చిన స్కూల్స్ ఇవే**

పశ్చిమ్ విహార్‌లోని భట్నాగర్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఉదయం 4:21 గంటలకు), శ్రీనివాస్‌పురిలోని కేంబ్రిడ్జ్ స్కూల్ (ఉదయం 6:23 గంటలకు), అమర్ కాలనీలోని డిపిఎస్ (ఉదయం 6:35 గంటలకు), డిఫెన్స్ కాలనీలోని సౌత్ దిల్లీ పబ్లిక్ స్కూల్ (ఉదయం 7:57 గంటలకు), సఫ్దర్‌జంగ్‌లోని దిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్ (ఉదయం 8:02 గంటలకు), రోహిణిలోని వెంకటేశ్వర్ గ్లోబల్ స్కూల్ (ఉదయం 8:30 గంటలకు) నుంచి మాకు కాల్స్ వచ్చాయని దిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారి ఒకరు తెలిపారు.ఢిల్లీలో ఇలా పాఠశాలలకు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండోసారి. నాలుగు రోజుల క్రితం(డిసెంబరు 9న) కూడా 40కి పైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. పాఠశాల ఆవరణల్లో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డాలర్లు ఇవ్వాలని గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించారు. అయితే, అది నకిలీదని ఆ తర్వాతి ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చాయి.

# బాలికపై వృద్ధుడి అత్యాచారం

మొదటిపేజీ తరువాయి

అయిన వృద్ధుడు ఆ బాలికపై కన్నేసినట్లు తెలిసింది. దీంతో అదే సమయంలో ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు సమాచారం. అక్కడ జరిగిందంతా ఆ బాలిక ఇంటికెళ్లి తన అమ్మ నాన్నలతో చెప్పగా.. ఊరు ఊరంతా ఈ విషయం పాకింది. దీంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతా ఒక్కటయ్యారు. ఎలాగైనా ఆ వృద్ధుడికి తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్థులంతా ఒక్కటై ఆ వృద్ధుడిపై దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో తీవ్ర గాయాలపాలయ్యాడు. అనంతరం ఇంకొందరు అతడిని హాస్పిటల్‌కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. కానీ దెబ్బలు గట్టిగా తగలడంతో ఆ వృద్ధుడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆ గ్రామానికి చెందిన కొందరు తగిన గుణంపాఠం జరిగిందని అంటుంటే.. మరికొందరు మాత్రం ఇది న్యాయవ్యవస్థకే అప్పగించాల్సి ఉండాలని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పికెట్‌లు ఏర్పాటు చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
14.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### నేటి నుంచి సంక్షేమ హాస్టళ్ల సందర్శన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు సంక్షేమ హాస్టళ్ల తనిఖీ చేపట్టనున్నారు. సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సీనియర్ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను శనివారం నాడు వ్యక్తిగతంగా సందర్శించనున్నారు. అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను అంచనా వేయనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది.



# రూ.408 కోట్లు ఇప్పించండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలువురు కేంద్రమంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లతో సమావేశమయ్యారు. వెనుకబడిన జిల్లాలకు సంబంధించి రూ. 18 వందల కోట్ల గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ ఖర్చులను ఏపీ నుంచి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, పలు కొత్త మార్గాలను కేంద్ర నిధులతోనే చేపట్టాలని అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.

రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.18 వందల కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులోని కేంద్ర ఆర్థిక మంత్రి ఛాంబర్‌లో నిర్మల సీతారామన్‌తో సీఎం భేటీ అయ్యారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంటుపై చర్చించారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ. 450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు కేంద్రం గతంలో అంగీకరించిందని ఆ మేరకు 201920 నుంచి 202324 వరకు పెండింగ్‌లో ఉన్న రూ. 18 వందల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు.

**ఏపీ రూ.408 కోట్లు ఇవ్వాలి..**

రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్తా, మానవ హక్కుల కమిషన్, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని సీఎం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లారు. వీటి నిర్వహణకు రూ.703 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని. అందులో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ. 408 కోట్లు చెల్లించాల్సి ఉందని చెప్పారు. డబ్బులు చెల్లించేందుకు ఏపీ అంగీకరించిందని, కేంద్ర హోం శాఖ కూడా ఆంధ్రప్రదేశ్‌కు లేఖలు రాసిందని సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్ వెంటనే రూ. 408 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా 2 వేల రూ. 547 కోట్ల రికవరీకి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటినీ 201415లో కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ. 495 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తాన్ని తెలంగాణకు సర్దుబాటు చేయడం లేదన్నారు. తాము దృష్టికి తెచ్చిన అంశాల్లో చొరవ తీసుకుని రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పించాలని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి..**

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని పొందుపర్చిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని, కానీ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని తాను గతంలో లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని తెలిపారు. వికారాబాద్‌కృష్ణా స్టేషన్ మధ్య రైల్వేశాఖనే పూర్తి వ్యయంతో కొత్త రైలు మార్గం నిర్మించాలని కోరారు. ఈ మార్గం నిర్మిస్తే మారుమూల ప్రాంతాలైన పరిగి, కొడంగల్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతోపాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ మార్గం వల్ల వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా రైల్వే స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. కల్వకుర్తిమాచర్ల మధ్య కొత్త రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ స్టేషన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందన్నారు. డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్‌గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబీరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్థూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు. పాలేరు శాసనసభ నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా ఉన్నాయని భూసేకరణ రైల్వే శాఖకు భారంగా మారుతుందన్నారు. ఆ ప్రతిపాదిత మార్గాలను మార్చి డోర్నకల్ నుంచి వెన్నారంమన్నెగూడెంఅబ్బాయిపాలెంమరిపెడ మీదుగా మోతె వరకు రైల్వే లైన్లను మార్చాలని సీఎం కోరారు. దీని వల్ల 19 కిలో మీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు.

# కాట శ్రీనివాస్ గౌడ్ నిఖార్సైన కాంగ్రెస్ నేత

- కష్ట కాలంలో పార్టీకి తోడుగా నిలిచిన నాయకుడు
- కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకునే లీడర్
- నిస్వార్థ నాయకునికి పదవి ఇవ్వాలి.. న్యాయం చేయాలి
- కాంగ్రెస్ అధిష్టానానికి పటాన్ చెరు నియోజకవర్గ నాయకుల విజ్ఞప్తి
- ఘనంగా 'కాట' జన్మదిన వేడుకలు
- రక్తదాన శిబిరం, రోగులకు పండ్ల పంపిణీ






**పటాన్ చెరు,విశాలభారతి**

కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నిస్వార్థ, నిఖార్సైన నాయకుడు..కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి తోడుగా నిలిచిన నేత..

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకునే లీడర్ కాట శ్రీనివాస్ గౌడ్ కు పదవి ఇచ్చి న్యాయం చేయాలని పటాన్ చెరు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాట శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. తమ ప్రియతమ నేత పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రక్తాన్ని దానం చేశారు. భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి తమ అభిమాన నేత జన్మదిన సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాట శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ ప్రజల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గుండెల్లో ఎప్పుడూ ఉంటారని, తను అధికారంలో లేకున్నా పది సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ జెండాను మోసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యకర్తలను గుండెలో పెట్టుకొని కాపాడుకున్నటువంటి నాయకుడైన కాట శ్రీనివాస్ గౌడ్ కు ఆయన పార్టీకి అందించిన, అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు తగ్గట్టు పదవి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ మున్నా, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రారెడ్డి, మహేష్ గౌడ్, నర్సింగ్ రావు, శోభ, జయమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు, కాట శ్రీనివాస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాట**

తన పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహాశివుడి ఆశీస్సులు పొందారు. పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తాను అందుబాటులో లేకున్నా అభిమానంతో తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కాట శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అజ్ఞాతంలోకి మోహన్ బాబు..

- జర్నలిస్టుపై దాడి ఘటనలో కీలక పరిణామం
- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేయనున్న పోలీసులు

**విశాలభారతి, హైదరాబాద్**

కుటుంబ వివాదాల నేపథ్యంలో కవరేజ్ కు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేసిన ఘటనలో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే. అయితే దీనిపై హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు మోహన్‌బాబు. శుక్రవారం నాడు పిటిషన్‌ను విచారించిన కోర్టు.. ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ నుకొట్టేసింది. దీంతో మోహన్‌బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన కోసం పోలీసులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఏ క్షణంలోనైనా ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉంది.

**జర్నలిస్టుపై దాడి..**

జల్ పల్లిలోని తన ఇంట్లోకి కొడుకు మనోజ్ , ఆయన భార్య మౌనికా రెడ్డితో కలిసి చొరబడుతున్న సమయంలో అక్కడ న్యూస్ కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టు రంజిత్ పై మోహన్ బాబు ఆయన మైక్ తోనే దాడి చేశారు. దీంతో రంజిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాచకొండ పోలీసులు .. మోహన్ బాబుపై హత్యాయత్నంతో పాటు ఇతర కేసులు నమోదు చేశారు. దీంతో ఆయన అరెస్టు తప్పదని తేలిపోయింది. అయితే ఇప్పటికే ఈ కేసులో రాజీ కోసం కూడా మోహన్ బాబు కుటుంబం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



# శ్రీరాంసాగర్, నిజాంసాగర్ కు పూర్వవైభవం చేకూరుస్తాం

- ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు
- ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి**

శ్రీరాంసాగర్, నిజాంసాగర్ కు పూర్వవైభవం చేకూరుస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును సందర్శించి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇరిగేషన్ అధికారులు, తదితరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎస్సారెస్పీ జలాశయం స్థితిగతులను అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఎస్సారెస్పీ ద్వారా గడిచిన ఐదేళ్లుగా వానా కాలం, యాసంగి సీజన్లలో ఆయకట్టు పరిధిలోని పది జిల్లాలలో ప్రతి ఏడాది సగటున 12.5 లక్షల ఎకరాలకు సాగు జలాలు అందించగలిగామని తెలిపారు. కాకతీయ, సరస్వతి, లక్ష్మీ కెనాల్ ద్వారా విడుదల చేస్తున్న సాగు, తాగు నీటి వివరాలు, ఎస్సారెస్పీ ఆధారంగా ఎత్తిపోతల పథకాలకు అందుతున్న జలాలు తదితర అంశాలను మంత్రి చర్చించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంపై ఆరా తీశారు.ఎస్సారెస్పీ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.సాగు నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి,వేముల ప్రశాంత్ రెడ్డిల అభ్యర్థన మేరకు 21వ ప్యాకేజీ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తామని అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని చారిత్రాత్మకమైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు పూర్వవైభవం చేకూరుస్తామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని అన్నారు. 112 టీఎంసీల నీటి మట్టం కలిగిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం ప్రస్తుతం 80 టీఎంసీలకు పడిపోయిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఎస్సారెస్పీలో పూడికతీత పనులు చేపట్టి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంపొందిస్తామని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు ఇరిగేషన్ శాఖలో సమూల ప్రక్షాళన చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోని నీటిపారుదల శాఖలో కొత్తగా 700 మంది ఏ.ఈలను,1800 మంది లష్కర్లను పొరుగు సేవల పద్ధతిలో నియమించామని మంత్రి తెలిపారు. మరో 1300 పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు లేఖ రాశామని అన్నారు. గత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను అప్పుల రూపంలో తెచ్చి ప్రాజెక్టుల పేరిట వెచ్చించినప్పటికీ, రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మంత్రి ఆక్షేపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందిస్తూ రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని వివరించారు.కాళేశ్వరం ద్వారా చుక్క నీటిని వినియోగించుకోకుండానే రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ లో రికార్డు స్థాయిలో 66.07లక్షల ఎకరాల విస్తీర్ణంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట సాగు అయ్యిందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజకు కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. వచ్చే ఐదేళ్లు ప్రతి ఏటా ఖరీఫ్, యాసంగి సీజన్లలో సన్నాలకు 500 బోనస్ తప్పక చెల్లిస్తామని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని భరోసా కల్పించారు. అధికారం చేపట్టిన 10 నెలల వ్యవధిలోనే 55 వేల ఉద్యోగ నియామకాలు చేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు హైదరాబాద్ లో అంతర్జాతీయ స్థాయి స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పామని, ఐటీఐలలో ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టి అప్ గ్రేడ్ చేశామని,ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర సహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఐడీసీఎంఎస్ చైర్మన్ తారా చంద్,బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి,ఇరిగేషన్,సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
14.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నర్సింహులపేట, విశాభారతి:

మండల కేంద్రానికి చెందిన మిరియాల విష్ణు బుధవారం నర్సంపేటలో వివాహ వేడుకకు హాజరై మాదన్నపేట చెరువు కట్ట మీదుగా కారు ప్రయాణం చేస్తుండగా కారు చెరువు వద్ద అదుపు తప్పి చెరువులోకి దూసుకొని వెళ్లి కారు మునిగిపోయి మరణించినారు. వారి తండ్రి మిరియాల వెంకన్న, కుటుంబ సభ్యులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మండలం మాజీ యూత్ ప్రెసిడెంట్ బండి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, నరసింహారెడ్డి, అలువాల నవీన్, భారీ లింగన్న యాదవ్, మూడవత్ వెంకన్న, కొత్త రవీందర్ రెడ్డి,పటేల్ రామన్న, వెంకటేశ్వర్లు, స్థానిక బి ఆర్ ఎస్ కార్యకర్తలుతదితరులు ఉన్నారు.

## ఇసుక ఫిల్టర్లు ధ్వంసం

ఆమనగల్లు, విశాల భారతి :



మండలంలోని శెట్టిపల్లి గ్రామ శివారులో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. తహసీల్దార్ లలిత ఆదేశాల మేరకు శెట్టిపల్లి గ్రామ శివారులో పలువురు నెలకొల్పిన ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. మండలంలో ఎవరైన అక్రమ ఇసుక తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

- ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు

మణుగూరు, విశాలభారతి:



రాయగూడెం నుండి గోదావరి ఒడ్డు వరకు 90 లక్షల ఖర్చుతో నూతన బీటీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యేకి నాయకులు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి గ్రామంలో అమలు పరుస్తున్నామని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేయించి ప్రజల రుణం తీర్చుకుంటారని తెలియజేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. తగు అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సమస్యలపై చర్చించారు. గ్రామపంచాయితీలో విద్య వైద్యం ఇరిగేషన్ ఫారెస్ట్ ఎలక్ట్రికల్ అగ్రికల్చర్ రెవిన్యూ ఇలా అన్ని శాఖల అధికారులతో ప్రజల సమస్యల గురించి గ్రామస్తుల సమక్షంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి గ్రామస్తుల సమస్యలు తెలుసుకుని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో నివసించే ఐదుగురు వికలాంగులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందజేశారు తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- మేదరమెట్ల వెంకటేశ్వరరావు లిఫ్ట్ చైర్మన్

కోదాడ, విశాలభారతి:

నాగార్జున సాగర్ ఎడమకాలపై గల ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జయభారత్ లి ఫ్ట్ ఇరిగేషన్ కొక్కిరేణి ఎల్ 30, 31 మొదటి స్టేజి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ రైతుల సమావేశం ఎర్రం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు, లస్కర్లు, వాచ్మెన్ లను యధావిధిగా కొనసాగించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వీర్ని స్కీములోకి తీసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ లిఫ్ట్ చైర్మన్ పోటు లక్ష్మయ్య, రైతులు పోటు వెంకట రామయ్య, పోటు అశోక్ కుమార్, రావులపెంట వెంకన్న, తాళ్లూరి సూర్యం, శణగాని సాంబయ్య, ధరావత్ రవి, వల్లపుదాసు రాజు, రేఖ లింగయ్య, ఎన్ చినరాములు, వట్టేపు కోటయ్య, ఎల్లావుల సైదులు, ప్రసాదు, నారాయణ, వెంకటయ్య, తదితర రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట, విశాలభారతి

నాణ్యమైన వస్తు సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్సూర్యాపేట సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భూమిరెడ్డి హాస్పటల్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస ఏజెన్సీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా సూర్యాపేట పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువతకు మంచి ఉపాధి అవకాశాలు పట్టణంలో లభిస్తున్నాయని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ద్వారా లభించే వస్తు సేవలను వినియోగించుకోవాలని అన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ప్రొప్రైటర్, సీజీ సూర్యాపేట జిల్లా డిస్ట్రిబ్యూటర్ గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ఏజెన్సీ నందు పంపు మోటార్స్, గీజర్స్, ఎల్ఈడి లైట్స్, ఫ్యాన్స్, వాటర్ హీటర్స్, రివాల్ట్ కంపెనీ వారి ఎల్ఈడి లైట్స్, టేబుల్ ఫ్యాన్స్, వాల్, సీలింగ్ ఫ్యాన్స్ లభిస్తాయని తెలిపారు. తమ ఏజెన్సీ నందు తక్కువ ధరలలో గ్యారంటీతో కూడిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, నాయకులు చిలుముల సునీల్ రెడ్డి, పందిరి మల్లేష్, గద్దల నాగరాజు, బిక్షం రెడ్డి, శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ప్రొప్రైటర్ గద్దల శ్రీనివాస్,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహం సామాజిక దురాచారం

భీమదేవరపల్లి, విశాల భారతి

బాల్య వివాహాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని, అదొక సామాజిక దురాచారమని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పి.వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏ కె వి ఆర్ జూనియర్ కళాశాలలో బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహా లపై అవగాహన కల్పించేందుకు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాలికలను వేధించినా, అక్రమ రవాణా చేసినా 100, 1930నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ భాగ్యలక్ష్మి, ఏ హెచ్ టి యు రామారావు, ఐసిడిఎస్సి స్వర్ణలత, మానస షేర్ ఎన్జీవో కమ్యూనిటీ మొబిలైజర్ జగన్ గాయత్రి టీచర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ నెంబర్ వన్

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, విశాల భారతి

దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి స్థానంలో నిలుస్తుందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, స్ప్రింక్లర్ పైపులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, రైతులకు, మహిళల కు పెద్దపీట వేశామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం లో నే రైతులకు మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని అన్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత మాకే దక్కుతుందని అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారికి అండగా ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుతో పని చేస్తున్నారని, గత పాలకులు చేసిన అభివృద్ధి ఏమి లేదని దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. ముందు చూపుతూనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే తెలంగాణ రాష్ట్రం స్వయం సమృద్ధిని సాధించిందని అన్నారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రకోటను ఇచ్చేయండి..

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఎర్రకోటను భారత ప్రభుత్వం తమకు అప్పగించాలని మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని.. దానిని తమకు ఇచ్చేయాలని మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్II ముని మనవడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై రెండున్నరేళ్ల అనంతరం మళ్లీ కోర్టుకు వెళ్లారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం తర్వాత మొఘలుల ఆస్తులు, కట్టడాలను(ఎర్రకోట) బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని.. దాంతో దేశం విడిచి వెళ్లిపోయిన అప్పటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్II 1862 నవంబరు 11న మృతి చెందారని ఆమె పేర్కొన్నారు. వారు నిర్మించిన ఎర్రకోటను భారత ప్రభుత్వం ఆక్రమించుకుందన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం అప్పగించడానికి సిద్ధంగా లేకపోతే.. తమకు తగిన పరిహారం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. కాగా దానిపై విచారణ జరిపిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ఆమె చేసిన అప్పీల్‌ను తోసిపుచ్చింది. బ్రిటిషు వారు స్వాధీనం చేసుకున్న 150 ఏళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించడాన్ని బెంచ్ తప్పుబట్టింది. అప్పీల్ చేసుకోవడంలో జరిగిన విపరీత జాప్యం కారణంగా ఆమె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2021లో దీనిపై అప్పీల్ దాఖలు చేశానని.. తన కుమార్తె మరణం వల్ల తాను తీవ్రంగా కుంగిపోవడంతో మళ్లీ కోర్టును ఆశ్రయించలేకపోయానని సుల్తానా బేగం న్యాయస్థానానికి తెలియజేశారు.



## సీఎం కప్ వాలీబాల్ లో ఆకునూరు విద్యార్థుల జయకేతనం

సైదాపూర్ విశాల భారతి

మండల స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ఆకునూర్ విద్యార్థులు జయ కేతనం ఎగుర వేశారు. ఈనెల 10 నుండి 12 వరకు జరిగిన సీఎం కప్ మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో బాలికల విభాగంలో ఆకునూరు ప్రథమ వెంకటేశ్వర్లపల్లి ద్వితీయ స్థానాలు బాలుర విభాగంలో వెంకటేశ్వర పల్లె ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలుర బాలికల విభాగంలో ఆకునూర్ వెంకటేశ్వరపల్లి గ్రామాల తరపున ఆడిన అందరు విద్యార్థులు ఆకునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు కావడం గమనార్హం. శుక్రవారం వాలీబాల్ క్రీడలో గెలుపొందిన విద్యార్థులతో పాటు వాలీబాల్ లో జిల్లా స్థాయికి ఇతర క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఫిజికల్ డైరెక్టర్ గిరుమల్ల నిర్మల ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్ బైరి సుధాకర్ గోదారి సమ్మయ్య హరియా పిల్లి చిరంజీవి రవీందర్ రెడ్డి రొడ్డ సుజాత తదితరులు అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి, విశాల భారతి

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నివాసం ఉంటున్న బొందల అలివేల శుక్రవారం ఆకస్మాతుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబసభ్యులకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాల ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, డొక్కా జంగయ్య, డొక్కా బాల్ రాజ్, డొక్కా రమేష్, డొక్కా బాలస్వామి, గుమ్మకొండ వెంకటయ్య, గుమ్మకొండ ఎట్టయ్య, పెరుమాల్ల ఆంజనేయులు, తోటపల్లి నర్సింహా, డొక్కా శ్రీశైలం, గణేష్, మహేష్, మొక్తాల రాములు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, విశాలభారతి:**

బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ భరోసా ఇచ్చారు. మోతే మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రోడ్డు ప్రమాదంలో మంద ఉపేందర్ మృతి చెందారు. బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ భార్య మంద ఉమారాణి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్టైతే నామినికీ 2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, నవిల రామ్ కోటీ, వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్లు గుండాల గంగులు, గాంధీ తదితరులు ఉన్నారు.

## 'వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలి'



**ఆమనగల్లు, విశాల భారతి :**

వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం మాడ్గుల ఆసుపత్రికి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన 108 అంబులెన్స్ను ఆయన ప్రారంభించారు. ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ డీఎంహెచ్వో సుధా మాధవి, తాహసిల్దార్ వినయ్ సాగర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా సంక్షేమ ప్రభుత్వం

- ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్, విశాలభారతి:**



రాష్ట్రంలో నడుస్తుంది ప్రజా పాలన అందుకనే అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలోని రామలింగపురం రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం శాశ్వత భవన నిర్మాణం కోసం భీమిడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవడు భీమిడి మాధవరెడ్డి ఏడు గంటల స్థలంనీ దానం చెయ్యగా భవన నిర్మాణం కోసం 80 లక్షల రూపాయలతో ప్రాథమిక సహకార సంఘం బ్యాంకు భవన నిర్మాణం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మందుల సామిల్ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. సహకార బ్యాంకు రైతులందరికీ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

- ఎంపీ మల్లు రవికి మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు వినతి

**ఆమనగల్లు, విశాల భారతి :**



నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన పూర్వపు సమితి కేంద్రం ఆమనగల్లు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయలు ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవిని ఆమనగల్లు మాజీ సర్పంచ్, గుర్రం కేశవులు కోరారు. ఢిల్లీలోని ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలని అందించి, శాలువలతో సత్కరించి, ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయాలు, ఆర్డీవో, ఎస్టిఓ, సబ్ రిజిస్టర్, ఆర్టీవో, ఏసీపీ కార్యాలయాలతో పాటు, ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పేదలకు ఉపాధి కల్పించాలని, ఆమనగల్లు పేరుతో గురుకుల పాఠశాల షాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. తిరిగి ఆమనగల్లు కు తెప్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని, డిగ్రీ కళాశాల భవనం నిర్మించాలని, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి ఆమనగల్లు మండలాన్ని విద్య హాబ్ మార్చాలని కోరినట్లు కేశవులు తెలిపారు. ఆమనగలు అసంపూర్తిగా మునిగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని కోరినట్లు కేశవులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ మల్లు రవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆమనగల్లులో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలతో పాటు, మండలాన్ని విద్యా హాబ్ గా మారుస్తానని హామీ ఇచ్చినట్లు కేశవులు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి
# నిరుపేద ప్రజలకు వరం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :**

ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామానికి చెందిన పలువురికి శుక్రవారం సీఎంఆర్ చెక్కులు తన క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకొని హాస్పిటల్ బిల్స్ ప్రభుత్వానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య, రాంపూర్ మాజీ ఎంపిటిసి టి. వెంకటయ్య, వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి విష్ణు గౌడ్ నాయకులు కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏడాది కాలంలోనే అభివృద్ధి కుంటుపడింది

- బీఆర్ఎస్ పార్టీ మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్

**మణుగూరు, విశాలభారతి:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది.ఈ ఏడాది కాలంలో అభివృద్ధి కుంటుపడిందని బీ ఆర్ ఎస్ పార్టీ మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం గురించి మాట్లాడాల్సిన అవసరం కూడా లేదు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చింది లేదు, రైతులు ఆశ వర్కర్లు, టీచర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ఇలా నిరసనలతో రోడ్డు ఎక్కని రంగం లేదని అన్నారు. రాష్ట్రంలో జరిగే నిరసనల గురించి చెప్పుకుంటూ పోతే రోజు మొత్తం సరిపోదని అన్నారు. ఇక పినపాక నియోజకవర్గంలో భద్రాచలం క్రాస్ రోడ్ నుంచి దుగునేపల్లి రోడ్డు మొత్తం గుంతలు అయి పూర్తిగా పాడవడం వల్ల బిటిపిఎస్ పవర్ ప్రాజెక్టు రోడ్డులో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం, అధికారులు స్పందించి తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని. డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మీడియా ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ నూకారపు రమేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఎడ్ల శ్రీను, యాదగిరి గౌడ్, ప్రభుదాస్, టీ .రామకోటి, బి. రమేష్, గుర్రం సృజన్, ఆవుల నరసన్న,హర్ష, పి. శ్రీను, చందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం, రైతుల సహకారంతో మార్కెట్ ను అభివృద్ధి పదంలో నడిపిస్తాం

యాట గీతా

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ తొలి సమావేశం శుక్రవారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగింది. మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతా నర్సింహ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో మార్కెట్ కు నూతన పాలకవర్గాన్ని నియమించిన ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రైతుల విశ్రాంతి భవనం ఆధునీకరణ, పాడైన ప్రహరీ గోడ మరమ్మత్తు, కడ్తాల్ లో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎనిమిది దుకాణాలను స్వాధీన పరుచుకుని ప్రారంభించడానికి తీర్మానించారు. ప్రభుత్వం, రైతుల సహకారంతో మార్కెట్ ను అభివృద్ధి పదంలో నడిపిస్తామని చైర్పర్సన్ గీతా పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. రైతులను మోసగించే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని పేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ ,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు కండే పాండురంగయ్య, నరేష్ నాయక్, తాళ్ల రవీందర్, గట్ల కేశవరెడ్డి ,మిట్టపల్లి అంజయ్య, వసుపుల శ్రీశైలం ,పల్లె జంగయ్య ,యాదయ్య, రమేష్ గౌడ్ ,సంపత్ కుమార్, అజీమ్, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సూపర్వైజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల

- నీటి పారుదల శాఖ, టూరిజం శాఖకు ప్రతిపాదనలు
- సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి**



బాల్కొండ నియోజకవర్గం ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ సందర్శన, సమీక్షా సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నియోజకవర్గంలోని నీటి పారుదల శాఖ,టూరిజం శాఖకు సంబంధించిన పలు ప్రతిపాదనలు ఎమ్మెల్యే వేముల అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ 20,21,21 A గురించి మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రూ.5800 కోట్లతో బాల్కొండ నియోజకవర్గం 80వేల ఎకరాలు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం 1,14,000 ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గం 6వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అని తెలిపారు. ఇప్పటికే దాదాపు 3300 కోట్లు ఖర్చు పెట్టి 60% పనులు పూర్తి కాగా మిగితా పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు ఇవ్వవలసిందిగా మంత్రిని కోరారు. కేవలం ప్యాకేజ్ 21A మెట్పల్లి సెగ్మెంట్ ద్వారా బాల్కొండ నియోజకవర్గం 80వేల ఎకరాలు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం 29వేల ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గం 6వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు అని తెలిపారు. ఈ ప్యాకేజి లో హెడ్ వర్క్స్, పంప్ హౌజ్ లు, ప్రధాన పైప్లైన్ పనులు దాదాపు 80% పూర్తి కాగా, కేవలం డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ పనులు అంటే 20% పని మాత్రమే మిగిలి ఉంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేస్తే 1,15,000 ఎకరాలకు తొందరగా సాగునీరు ఇవ్వవచ్చు అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయించవలసిందిగా కోరారు. చిట్టాపూర్, ఫత్తెపూర్, సుర్బిర్యాల్ ఎల్ఐఎస్ ప్రాజెక్ట్ ద్వారా రూ.150 కోట్లతో 9274 ఎకరాలకు సాగునీరు ప్రతిపాదించగా బాల్కొండ నియోజకవర్గంలో చిట్టాపూర్, బాల్కొండ, శ్రీరాంపూర్ గ్రామాలకు రూ.60 కోట్లతో 3474 ఎకరాలు,ఆర్మూర్ నియోజకవర్గంలో ఫేత్తెపూర్,సుర్బిర్యాల్ గ్రామాలకు రూ.90 కోట్లతో 5740 ఎకరాలు సాగు నీరు ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు మొదలైయి నత్తనడకన సాగుతున్నాయని కావున పనుల్లో వేగం పెంచి ప్రాజెక్ట్ ను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిని కోరారు. బాల్కొండ నియోజకవర్గంలో చౌట్పల్లి హన్మంత్ రెడ్డి ఎల్ఐఎస్ ద్వారా అనేక చెరువులు నింపుటకు ఈ స్కీంలో అప్పుడు సిమెంట్ పైప్ లు వాడటం వల్ల తరుచుగా లీకేజ్ లు అవడం జరుగుతుంది. లీకేజ్ వల్ల నీరు చివరి వరకు చేరడం లేదు. కాబట్టి సిమెంట్ పైప్ లైన్ ను దశల వారిగా ఎంఎస్ పైప్ లైన్ లతో మార్చి నీరు చివరి చెరువు వరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తర తెలంగాణ రైతాంగం కోసం ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ కట్టడానికి బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలు ముంపుకు గురికావడంతో ఈ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో ఒక మెగా టూరిజం ప్రాజెక్ట్ చేపడితే తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని వారి దశాబ్దాల కోరిక తీరుతుందని అన్నారు. గతంలోనే టూరిజం శాఖ వారు ఆలోచన చేసి నాగాపూర్,జలాల్ పూర్ గ్రామాల శివారు పరిసరాలలో ఉన్న దీవిలపై మెగా టూరిజం ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం స్థలం గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు.అట్లాగే ఎస్సారెస్పీ నుండి బాసర వరకు బోట్ ను నడపడానికి టూరిజం శాఖ వారు ట్రయల్ రన్ కూడా నిర్వహించారని తెలిపారు. గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించి, పనులు మంజూరు చేయాలని కోరారు.




# అప్పుల బాధ తాళలేక 108 ఉద్యోగి మృతి

పినపాక, విశాలభారతి:

మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన అప్పి రెడ్డి, సుబ్బారెడ్డి అన్నతమ్ములు ఇద్దరు,108 పైలెట్స్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం నవంబర్ 30వ తారీఖున వారితో పాటు 108 విధులు నిర్వహిస్తున్న కరకగూడెం మండలానికి చెందిన దోమల ప్రవీణ్ అనే వ్యక్తి, అప్పి రెడ్డి , సుబ్బారెడ్డిలు పెట్టే చిత్రహింసలు తాళలేక మన స్థాపానికి గురై బల్వన్మరణానికి పాల్పడ్డాడు పడ్డాడు. వివరాల్లోకి వెళితే అప్పిరెడ్డి సుబ్బారెడ్డి కలిసి వడ్డీ వ్యాపారం గత కొంతకాలంగా చేస్తున్నారు, ఒకరోజు దోమల ప్రవీణ్ తో డబ్బులు అప్పుగా ఎవరికైనా కావాలి అంటే వడ్డీకి తాము ఇస్తామని ఎవరైనా ఉంటే చెప్పమని మాయ మాటలు పలికారు. దోమల ప్రవీణ్ కి స్నేహితులైన రావుల రవి, రావుల తేజ లకు ప్రణయ్ ఈ విషయం గురించి చెప్పగా వారు ఇద్దరూ కలిసి అప్పిరెడ్డి, సుబ్బారెడ్డి ఇలా వద్ద 50వేల రూపాయలు వారానికి 5,000 చొప్పున కారు తాకట్టు పెట్టుకొని వడ్డీకి డబ్బులు తీసుకున్నారు మరలా బైకు తాకట్టు పెట్టుకుని 30, 000రూ తీసుకున్నారు. రావుల రవి, రావుల తేజ ఫైనాన్స్ వాళ్లకి ఈఎంఐ కట్టకపోవడం వలన ఫైనాన్స్ వాళ్ళు వచ్చి కారు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి కార్యకర్తలు ప్రవీణ్ బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలి

- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు

కోదాడ, విశాలభారతి:



'మీడియా స్వేచ్ఛను హరించేలా కొందరు ప్రముఖులు ప్రవర్తిస్తున్నారని, దాడి చేసి సారీ చెబితే సరిపోతుందా అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సినీ ప్రముఖుల వారి కుటుంబ విషయాలను బయటపడేలా పోలీస్ స్టేషనులకు ఫిర్యాదులు చేసుకున్నప్పుడు, ప్రజలలో పాపులారిటీ ఉన్న వారిపై, తప్పనిసరిగా మీడియా ప్రతినిధులు ఫోకస్ చేస్తారని, ఆ క్రమంలోనే మోహన్ బాబు ఇంట్లో జరిగినటువంటి గొడవలకు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న క్రమంలో టీవీ9 జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబ, ఆయన వ్యక్తిగత సిబ్బంది గాయపరచడం విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసి సారీ చెప్పి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన 1మండిపడ్డారు. కనీసం ఆసుపత్రికి వెళ్లి జర్నలిస్టులు పరామర్శించలేదని, జర్నలిస్ట్ అంటే మరి అంత చిన్న చూపు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

- దళిత బంధు సాధన కమిటీ నాయకులు పల్లెపంగు నాగరాజు మాదిగ

నేరేడుచర్ల, విశాలభారతి:

దళితుల పక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం,గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు అధికారులచే ఎంపిక కాబడి, నిధులు అకౌంట్లో పడిన తరువాత,ఎన్నికల కోడ్ కారణముగా నిధులు డ్రా చేసుకోలేక పోయాము. కాబట్టి,16 తెదీ నుండి జరగబోయే అసబ్లీ సమావేశాలలో గత ప్రభుత్వం అధికారులచే ఎంపిక చేయబడ్డ రెండో విడత దళిత బందు లబ్ధిదారుల ఖాతాలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఎమ్మెల్యే,మంత్రులు శాసన సభ సాక్షిగా గళ మెత్తాలని కోరారు. ఈ విదంగా చేయకపోతే దళిత జాతి ఉసురు తగులుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లకుమల్ల రవీందర్, నందిపాటి గురవయ్య,ఇంజమూరి రాములు,లంకెపెల్లి నాగార్జున,ఇంజమూరి రాజేష్, మిడతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శంకర్ రెడ్డి 7వ వర్ధంతి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తండ్రి ముత్యాల శంకర్ రెడ్డి 7వ వర్ధంతిని కుంట్లూరు రావినారాయణ రెడ్డి కాలనీలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పాల్గొని శంకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ..నల్గొండ జిల్లా సంస్థాన్ నారాయణపురంలో సిపిఐ పార్టీ బలోపేతం చేయుటకు అనునిత్యం పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకులు ముత్యాల శంకర్ రెడ్డి అని ఆయన సేవలు గుర్తు చేశారు. ఆయన వారసత్వంగా ఆయన కొడుకు యాదిరెడ్డి నేడు పేద ప్రజల కోసం పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు హరిసింగ్ నాయక్, చిర్ర శేఖర్, యేశాల నర్సింహా, కేతరాజు నర్సింహా, పుల్లయ్య, వెంకన్న, నిరంజన్, మధు, ఈశ్వరయ్య, నన్నెసాబ్ మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
14.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం యువజన కాంగ్రేస్ నాయకుడు మునుకుంట్ల శ్రీధర్ గౌడ్ 18వ మహా పడిపూజకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరై ఆ హరిహర పుత్ర అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ CH,భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.





# భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోండి

- అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులకు గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచన

పటాన్ చెరు,విశాలభారతి





అభిరుచికి తగ్గ కోర్సులను ఎంపిక చేసుకుని, అందులో రాణించి, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులకు గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు సూచించారు. అవినాష్ కళాశాల కూకట్ పల్లి, ఎల్.బీ.నగర్, హయత్ నగర్, సికింద్రాబాద్ శాఖలకు చెందిన దాదాపు 750 మంది విద్యార్థుల బృందం శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించింది.

ఆహ్లాదకరమైన వాతావరణంలో గీతం ప్రోవీసీ అవినాష్ విద్యార్థులను స్వాగతించి, ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థకు చెందిన అన్ని అంశాలను స్వయంగా పరిశీలించి కూలంకషంగా తెలుసుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా బీస్కూల్ గురించి లోతైన అవగాహన కల్పించారుచడమే గాక, అక్కడున్న బ్లూమ్ బెర్గ్ వంటి అత్యాధునిక మౌలిక సదుపాయాల గురించి వివరించారు. అవినాష్ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఆకట్టుకునే జవాబులిచ్చి వారిని ఉత్సాహపరిచారు. గీతం బీస్కూల్ ఎంబీ ఏ చివరి సంవత్సరం విద్యార్థులతో అవినాష్ బృందం ముఖాముఖి సమావేశమై, వివిధ కెరీర్ ఎంపికలు, భవిష్యత్తు అవకాశాల గురించి ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించారు. ఆ తరువాత, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె. మమత వారితో సమావేశమై, ప్రాంగణ నియామకాలు, దానికి సన్నాహకంగా గీతంలో ఇచ్చే శిక్షణ, దానిని విజయవంతంగా పూర్తిచేసుకుని వివిధ కంపెనీలకు ఎంపికైన వారు పొందుతున్న జీతభత్యాల వివరాలను తెలిపారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగిన గీతం సందర్శన, ముఖాముఖి చర్చలు, స్వయంగా పరిశీలించే వెసులుబాటు వంటివి అవినాష్ విద్యార్థులకు విస్తృతమైన అవగాహనను ఏర్పరచడమే గాక, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి తోడ్పడింది. దీనికి అదనంగా గీతంలోని బ్లూమ్ బెర్గ్ వంటి అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేసిన పలు ప్రయోగశాలలు, ఆకట్టుకునే ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు అవినాష్ విద్యార్థుల ఆసక్తిని రెట్టింపు చేశాయి. పసందైన విందుతో ముగిసిన ఈ పర్యటన, పలువురు అధ్యాపకులు, విద్యార్థులతో ముఖాముఖి చర్చించడంతో పాటు వారితో పరిచయాలు ఏర్పరచుకోవడానికి వీలు కల్పించింది.



# సీఎంఆర్ చెక్కుల పంపిణీ

- మరిపెడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుని చేతుల మీదుగా అందజేత

డోర్నకల్, విశాలభారతి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంఆర్ చెక్కుల పంపిణీ న్యాయబద్ధంగా జరుగుతుందని,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీలో దలర్ల చేతిలో పదుల సంఖ్యలో నష్టపోయిన వారు ఎంతో మంది ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అలాంటి వ్యవస్థను రానీయకుండా బాధితులకే సత్వర న్యాయం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. ఈరోజు మరిపెడ మండలంలోని కొన్ని గ్రామాలలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడమే మా ప్రభుత్వ దైవమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్ ,నేతావత్ తండా పర్కల్జల్ తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు బానోతు కొండయ్య నాయక్, టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, నరసింహారెడ్డి, నునావత్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ ప్రహరీ గోడను నిర్మించండి

ఆమనగల్లు, విశాలభారతి :

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు గుర్రం గుట్ట కాలనీని అనుసరించి ఉన్న మార్కెట్ ప్రహరీ గోడ ఇటీవల వర్షాలకు కూలిపోయింది. దీంతో వ్యవసాయ మార్కెట్ యార్డులోకి పందులకు ఆవాస కేంద్రంగా ఏర్పడి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో తెలిపారు. అదేవిధంగా మార్కెట్ ప్రహరీ గోడ కూలిపోవడంతో పాములు కూడా కాలనీలోకి వస్తున్నాయని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ దృష్టికి కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రహరీ గోడను పరిశీలించి అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ దివ్య తెలిపారు. వినతి అందించిన వారిలో కాలనీవాసులు పాలాది శ్రీనివాస్, లింగంపల్లి అశోక్, తోట మల్లేష్,తోట నందు, శ్రీశైలం యాదవ్, బ్రహ్మం మైకం వెంకటేశ్వర్ రెడ్డి ప్రకాష్ నరసింహ గౌడ్ గంజి శ్రీను శ్రీనివాస్ చారి లు ఉన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు




# కరోనాలో దేశానికి అన్నం పెట్టిన ఘనత రైతులదే

- రైతులను గౌరవించిన కోరమండల్ ఫెర్టిలైజర్స్
- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

కోదాడ, విశాలభారతి:

రైతుల కష్టాన్ని గుర్తిస్తూ వారిని మరింతగా ప్రోత్సహించి బహుమతులను అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ (గ్రోమోర్) ఎరువుల సంస్థ రైతు సంబరాల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన డ్రాలో గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేసే కార్యక్రమానికి ఆ సంస్థ ఏపీ, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లుతో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో అన్ని ఉత్పత్తులు ఆగిపోయిన దేశానికి అన్నం పెట్టిన ఘనత రైతులదే అన్నారు. 140 కోట్ల జనాభాకు 320 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు పండించి ఇతర దేశాలకు సైతం పంపించే ఘనత మన రైతులకే దక్కుతుందన్నారు. అవసరం ఉన్న వరకు రసాయనిక ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేల సంరక్షణకు పాటుపడాలన్నారు. కోరమండల్ సంస్థ కేవలం వ్యాపార ధోరణితో కాకుండా రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏడిఏ ఎల్లయ్య, ఏవో రజని, సీనియర్ మేనేజర్ ప్రసాద్, తిరుమల రెడ్డి, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజా మార్గం

- ఎస్ఐ లక్ష్మి నరసయ్య

పాలకీడు, విశాలభారతి:



జాతీయ లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకవీడు మండల ఎస్ఐ లక్ష్మి నరసయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14వ తారీకు శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారు. కావున మండల ప్రజలకు ఇదొక సువర్ణ అవకాశం. కోర్టులో ఎప్పటి నుంచో పెండింగులు ఉన్న కేసులను రాజీ చేసుకొని, కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ ఆదాలత్ పనిచేస్తుంది అని తెలిపారు. అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్ బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్ ఆదాలత్ లో పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజమార్గం అని ఎస్ఐ లక్ష్మి నరసయ్య సూచించారు.



### రూ.1100 కోట్ల అంచనా వ్యయంతో

## 7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు

- నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహర్దశ
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎస్టిపి ప్లాంట్ల ఏర్పాట్లపై సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు అందించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో బిఓటి పద్ధతిలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చుగూడెం, అమీన్పూర్ పరిధిలోని చెరువుల సమీపంలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎందుకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు భూ కేటాయింపులు జరపాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులకు సంబంధిత శాఖ అధికారులు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్లాంట్ల పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభందిత కాంట్రాక్టర్ కు బి ఓ టి పద్ధతిలో నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెరువులు, కాలువలను మరీగ్ నీరు, కాలుష్యం బారి నుండి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి వెంటనే భూములు కేటాయించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, జలమండలి డిజిఎంలు బాబు, దీపాలి, శ్రీనివాసరావు, తహసిల్దార్లు రంగారావు, రాధా, సంగ్రామ్, బిక్షపతి, గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు.



### అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

**నాచారం,విశాలభారతి:**

అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం అన్నపూర్ణ కాలనీ లో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల అందజేత..!

- పాఠశాల ఆధ్వర్యంలో
- కె. ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం

**విశాల భారతి - జహీరాబాద్ :**

జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని పీచెర్యాగడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సజ్జాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు ప్లేట్లు,గ్లాసులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు.విద్యార్థులకు మీరు ఏం కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డిగ్రీ బాగా చదివిన తర్వాత ఐఏఎస్ కు ప్రిపేర్ కావాలని అటువంటి విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని ఈ పాఠశాల నుండి ఒక ఐఏఎస్ కావాలని నా కోరిక అని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ..సజ్జాపూర్, మాచిరెడ్డిపల్లె,పిచెర్యాగడి తండా (ఎ)మరియు (బి) గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు వారి గ్రామంలో సైకిళ్లు పంపిణీ చేయడం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ప్లేట్లను,గ్లాసులను అందజేయడం విద్యార్థులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని విద్యార్థుల పట్ల ఇంత శ్రద్ధ వహిస్తున్న కె.ప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.కోహీర్ మండల విద్యాధికారి శ్రీజాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ..ఇలాంటి




కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని మండలంలో మరికొన్ని స్కూళ్ళకి అందజేయవలసిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీర రెడ్డి,సజ్జపూర్ మాజీ సర్పంచ్ అదవి రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హేమలత,పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్, మైసయ్య,వాగుల చంద్రశేఖర్,పిచేర్యాగడి మైనారిటీ ప్రెసిడెంట్ జహీరోద్దీన్,నాయకులు పాఠశాల బృందం పాల్గొన్నారు.



## 'ప్రతి ఇంటికీ కరెంట్ మీటర్ ఇవ్వాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీ ఫేజ్ 1లో సరైన కరెంట్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మన్నెగూడలోని కరెంట్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేసి, ఈడీ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్గృహకల్పలో వందల కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరు కరెంట్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే ఆ కాలనీలో సర్వే నిర్వహించి, ప్రతి ఇంటికి కరెంటు మీటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీని పట్ల సానుకూలంగా స్పందించిన ఏడి శ్రీనివాస్, సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, మున్సిపల్ నాయకులు యం.సత్యనారాయణ, జె.ఆశీర్వాదం, పల్లె కృష్ణ, ఎన్. యాదగిరి, డి.శివ ప్రసాద్, కాశీం, నర్సింహ, రవి కుమార్, రవి నాయక్, దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఖాళీగా ఉన్న రెండు పడక

## గదుల ఇళ్లను స్థానికులకు కేటాయించండి

- బల్దియా పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచండి
- బల్దియా కమిషనర్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ వినతి

**పటాన్ చెరు,విశాలభారతి:**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో లబ్ధిదారులకు కేటాయించని ఇళ్లను స్థానికులకు కేటాయించాలని, మూడు డివిజన్లో పరిధిలో పారిశుద్ధ వ్యవస్థ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబరితికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా.. పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్ చెరు పరిధిలో నిరుపేదలు అత్యధికంగా నివసిస్తున్నారని, సొంత ఇల్లు లేక కిరాయిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నిర్మించిన 40 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఖాళీగా ఉన్న ఇళ్లను స్థానికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొద్దిమంది లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లను కేటాయించడం జరిగిందని, అర్హత కలిగిన లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. భారతి నగర్, రామచంద్రాపురం, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల కొరత మూలంగా శానిటేషన్ పూర్తి స్థాయిలో జరగడం లేదని తెలిపారు. చనిపోయిన కార్మికుల స్థానాల్లో నూతన కార్మికులను నియమించాలని, అర్హత లేకున్నా సూపర్వైజర్లుగా వ్యవహరిస్తున్న కార్మికులపై చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిధిలో నూతన జెసిబిని ఏర్పాటు చేయాలని కోరారు. పేద ప్రజల అవసరాల కోసం నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ అధ్వానంగా తయారయిందని తెలిపారు. రహదారులపై నిర్మించిన టాయిలెట్ల నిర్వహణ గాలికి వదిలేసారని పేర్కొన్నారు. వీటన్నింటిపై క్షేత్రస్థాయిలో పర్యటించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.



## పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.2 కోట్ల 8 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరు, విశాల భారతి**

పేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్ చెరు, రామచంద్రాపురం రెవెన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులు, డివిజన్లకు సంబంధించిన 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల ఎనిమిది లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అతిత్వరలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాబోతోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో పథకం కొనసాగుతుందని తెలిపారు. ఇళ్ల విషయంలో దళారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సోమిరెడ్డి, పరమేశ్ యాదవ్, లబ్దిదారులు పాల్గొన్నారు.



## 'ఆర్పీల అరెస్ట్ అక్రమం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

ఆర్పీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్ల అమలు కోసం పోరాడుతున్న వారిని అరెస్ట్ చేయడం దారుణమని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వాన్ని నిలదీస్తారన్న అక్కసుతో ఆర్పీలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్సను శుక్రవారం ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ రాఘవేందర్రెడ్డితో మాట్లాడి సొంత పూచీకత్తుతో పీఎస్ను వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డి.కిషన్ మ ఆట్లాడుతూ తెలంగాణలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 6వేల మంది ఆర్పీలుగా కొనసాగుతున్నారనిన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వీరిని ఏ ప్రభుత్వాలు కూడా గుర్తించకపోవడం దారుణమన్నారు. కనీస వేతనం కోసం పోరాడుతున్న ఆర్పీలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఆర్పీలకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కిషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యం. సత్యనారాయణ, ఆర్పీలు ఝాన్సీ, పార్వతి, మాధవి, సబిత, వినోద, మహేశ్వరి, సువర్ణ, సేనిలత, శివ కుమారి, జ్యోతి, మంజుల, ప్రియాంక, అపర్ణ, రాణి, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సహాయం చేయడంలో అసలైన సంతృప్తి

- పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- అఖిల వివాహానికి 25,000 ఆర్థిక సహాయం

**పాలకుర్తి,విశాలభారతి:**

పాలకుర్తి పట్టణానికి చెందిన నిరుపేద మారోజు సునీత శంకరాచారి దంపతుల,కుమార్తె చిరంజీవి అఖిల వివాహానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రూ 25,000 రూ, ఆర్థిక సహాయం అందించి తన సహాయ దాతృత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ యజమాని అయిన శంకరాచారి అందుడు కావడంతో, కుటుంబం కడు పేదరికాన్ని అనుభవిస్తూ కూతురీ వివాహానికి, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కోవడంతో విషయాన్ని తెలుసుకుని అండగా నిలిచిన్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబానికి సహాయం చేయడంలో అసలైన సంతృప్తి ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న నిర్భయంగా తనతో తెలుపవచ్చునని అన్నారు. నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి మానవతవాదులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యం, పట్టణ అధ్యక్షులు నాగన్న, మాజీ సర్పంచ్ యాకాంతరావు, పెనుగొండ రమేష్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక





# థండర్ షో కోసం కియరా పాట్లు

కియారా అద్వానీ మోస్ట్ అవైటెడ్ 2025 మూవీ గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ - శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియన్ చిత్రాన్ని దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సలార్- కల్కి 2898 ఏడి- దేవర- పుష్ప 2 .. వంటి భారీ చిత్రాలు వరుసగా పాన్ ఇండియా హిట్లు సాధించగా, ఇప్పుడు మళ్లీ అలాంటి రికార్డ్ బ్రేకింగ్ హిట్ సాధించాలని రామ్ చరణ్ హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ఇలాంటి కీలక మూవీలో కియరా లక్కీ ఛాన్స్ అందుకుంది. సంక్రాంతి బరిలో గేమ్ ఛేంజర్ రిలీజ్ కి రానుండగా, కియరా ఇప్పటికే ప్రచారం కానిచ్చేస్తోంది. పనిలో పనిగా కియరా సోషల్ మీడియాల్లోను బిజీ బిజీగా ఉంది. తాజాగా హార్పర్స్ బజార్ ఇండియా డిసెంబర్ 2024 కవర్ షూట్‌లో పాల్గొంది. కియారా మైఖేల్ కోర్స్ ఫాల్ వింటర్ 2024 కలెక్షన్ నుండి డిజైనర్ దుస్తులు ధరించి కియరా ఇచ్చిన ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇందులో ఫుల్ స్లీవ్‌లు, ఓపెన్ ఫ్రంట్ భారీ సిల్హౌట్, ఎంబ్రాయిడరీ బ్రాలెట్, హై-వెయిస్ట్ బికినీ బాటమ్స్‌లో అందంగా కనిపించింది. ఫోటోషూట్ ఆద్యంతం కియరా థై స్లిట్ ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే కియరా లేటెస్ట్ ఫోటోషూట్ చూశాక తన ఫంకీ హెయిర్ స్టైల్ తన లుక్ ని పూర్తిగా మార్చేసిందని వ్యాఖ్యానించారు. కొందరు అభిమానులు తమ ఫేవరెట్ ని గుర్తు పట్టలేకపోయామని, కన్ఫ్యూజ్ అయ్యామని కూడా కామెంట్లు చేస్తున్నారు. కొందరు అభిమానులు ఈ ఫోటోషూట్ ని దీపిక పదుకొనే గత ఫోటోషూట్ తో పోలి ఉందని విశ్లేషిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ చిత్రంలో కియరా నటిస్తోంది. తదుపరి హృతిక్ రోషన్- ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2లోను నటిస్తోంది. YRF గూఢచారి విశ్వంలో కియరా మొదటి సారి నటిస్తోంది.



# విక్టరీ వెంకటేష్ బర్త్‌డే స్పెషల్ 'సంక్రాంతికి వస్తున్నాం' సెకండ్ సింగిల్

విక్టరీ వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లో క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా, ఫ్యామిలీ మ్యాన్ గా కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ రోజు, వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ సెకండ్ సింగిల్- మీను ప్రోమో రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షి చౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్య (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షి ట్రెండీ ఎటైర్ కనిపిస్తుంది. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. ఖాకీ యూనిఫామ్‌లో సన్ గ్లాసెస్‌తో ధరించి, వెంకటేష్ క్లాసిక్ కాప్ లుక్ లో కనిపించారు. సీక్వెన్స్‌లోని గ్లింప్స్ కథాంశంలోని బ్రెత్ టేకింగ్ పార్ట్ ని సూచిస్తుంది, అతని డైనమిక్ ప్రజెన్స్ అభిమానులని కట్టిపడేసింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాట ఫస్ట్ సింగిల్ లాగానే క్యాచీగా ఉంటుందని హామీ ఇచ్చింది.



# ఇది మనందరి తప్పు..

సంధ్యా థియేటర్ దగ్గర జరిగిన సంఘటన ఒక దురదృష్టకరమైన, విచారకర ఘటన. దీని నుంచి మనం అందరం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. ఇకపై మరిన్ని జాగ్రత్తలు పాటించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇందులో మన అందరి తప్పూ ఉంది. ఒక వ్యక్తిని నిందించడం కరెక్ట్ కాందటూ నేచురల్ స్టార్ నాని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం సరైనది కాదని నాని అభిప్రాయపడ్డారు. సినిమా వాళ్ళకు సంబంధించిన విషయంలో ప్రభుత్వధికారులు, మీడియా అత్యుత్సాహం చూపిస్తుంది. ఇదే సాధారణ పౌరుల విషయంలో కూడా ఉండాలని కోరుకుంటున్నా అన్నారు నాని. మనం మంచి సమాజంలో జీవించాలి అంటూ కామెంట్ చేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.